


# మనం

## కరీంనగర్

జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

శనివారం | 11 | ఫిబ్రవరి | 2023 | పేజీలు : 5


## కరీంనగర్ శివారులో తాగునీటికి కూడా నోచుకోలేని దుస్థితి

- సరైన డ్రైనేజీలు, రోడ్లు లేవు

- హాత్ సే హాత్ జోడోలో ప్రజలు మొరపెట్టుకుంటున్నారు

నగర కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి



4 లో




# కోరుట్ల కోటపై పాగా వేసేదెవరు?

- నియోజకవర్గంలో ఆరంభమైన ఎన్నికల వేడి

- టిక్కెట్ల కోసం కసరత్తులు షురూ..

కోరుట్ల, ఫిబ్రవరి 10 (మనం న్యూస్): కోరుట్ల నియోజకవర్గంలో ఎన్నికల వేడి ఆరంభమైంది. ఈ ఏడాది సార్వత్రిక ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఈ ప్రాంతానికి చెందిన వివిధ పార్టీల నేతలు టిక్కెట్లు దక్కించుకునేందుకు కసరత్తులు ప్రారంభించారు. అధికార బిఆర్ఎస్ పార్టీ మినహా బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులు ఇప్పటి నుంచే ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. పార్టీ కార్యకర్తలతో సమాలోచనలు సాగిస్తూ, ఆయా పార్టీల ముఖ్య నేతల వద్ద టిక్కెట్ల కోసం యత్నాలు సాగిస్తున్నారు.

**భారతీయ జనతా పార్టీ:** భారతీయ జనతా పార్టీకి కోరుట్ల నియోజకవర్గంలో బలమైన క్యాడర్ ఉంది. గతంలో బిజెపి నుంచి ఎన్నికైన చెన్నమనేని విద్యాసాగర్ రావు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో మంచి పట్టు సాధించడంతో పాటు పార్టీని బలోపేతం చేశారు. కోరుట్లతో పాటు కథలాపూర్, మేడిపల్లి మండలాల్లో బిజెపికి పటిష్టమైన క్యాడర్ ఉంది. ఇప్పటికీ భారతీయ జనతా పార్టీలో అనేకమంది క్రియాశీలకంగా వ్యవహరిస్తూ పార్టీని వీడకుండా కొనసాగుతూ ఉండడం గమనార్హం.

**కాంగ్రెస్ పార్టీ:** గతంలో కాంగ్రెస్ కంచుకోటగా ఉన్న కోరుట్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి రత్నాకర్ రావు అనేకమార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై, రాష్ట్ర మంత్రిగా వ్యవహరించి అనేక అభివృ ద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బుగ్గారం నియోజకవర్గంలో సర్పంచ్ నుండి అనేక మెట్లు ఎక్కుతూ శాసనసభ్యునిగా జువ్వాడి రత్నాకర్ రావు పలుమార్లు ఎమ్మెల్యేగా, దేవాదాయ శాఖ మాత్యులుగా ఇతర శాఖల బాధ్యతలు నిర్వహిస్తూ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి కోరుట్ల నియోజకవర్గంలో బలమైన, తిరుగులేని నాయకుడిగా ఎదిగి ప్రజల మంచి ఆదరణ చూరగొన్నారనడంలో ఎలాంటి సందేహం లేదు.

**భారత రాష్ట్ర సమితి:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక

మిగతా 2లో..







## నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి

- అధికారుల ఆలసత్వం

- మృతికి కారణం కాంట్రాక్టర



5 లో

## కంటి వెలుగు శిబిరాలతో కంటి సమస్యలు దూరం



3 లో

## సిర్సపల్లిలో షూటింగ్ సందడి



హుజూరాబాద్‌రూరల్,ఫిబ్రవరి 10,(మనం న్యూస్) : మండలంలోని సిర్సపల్లి గ్రామంలో మిస్టర్ మల్లిఖార్జున్ యూట్యూబ్ ఛానల్ షూటింగ్ శుక్రవారం జరిగింది. గ్రామంలోని పరిసర ప్రాంతాల్లో షూటింగ్ చిత్రీకరించారు. షూటింగ్‌ను చేసేందుకు గ్రామస్థులు ఆసక్తి చూపారు. ఈ కార్యక్రమంలో నటీనటులు శ్రీరాముల మల్లిఖార్జున్, ప్రసాద్, మౌనిక, నిహారిక, కథ స్క్రీన్ ప్లే దర్శకత్వం మల్లిఖార్జున్, మాటలు అనిల్ చొప్పరి, అజయ్, ఆకునూరి, కామెరామెన్ రంజిత్, భూమేష్‌లు వ్యవహరించారు.

## ప్రతిభా పరీక్షలను విజయవంతం చేయాలి



హుజూరాబాద్‌టౌన్,ఫిబ్రవరి 10,(మనం న్యూస్) : భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 14,15వ తేదీల్లో జిల్లా వ్యాప్తంగా పదో తరగతి విద్యార్థులకు నిర్వహించ తలపెట్టిన ప్రతిభా పరీక్షలను విద్యార్థులు విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి పొడిశెట్టి అభిలాష్ తెలిపారు. శుక్రవారం ప్రతిభా పరీక్షకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా సహయ కార్యదర్శి అభిలాష్ మాట్లాడుతూ ప్రముఖ విద్యావేత్త చుక్క రామాయ్య, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డిలు ప్రశ్నాపత్రాన్ని రూపొందించారని తెలిపారు. ప్రతిభ ఆధారంగా బహుమతుల పంపిణీ జరగనున్నట్లు తెలిపారు. వివరాలకు 99492 25032 నంబర్‌ను సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రశాంత్, యుగేందర్, విష్ణు, నాని తదితరులు ఉన్నారు.

## శాలపల్లిలో చేనేత విగ్రహా ప్రతిష్టానకు భూమి పూజ



హుజూరాబాద్‌రూరల్,ఫిబ్రవరి 10,(మనం న్యూస్): మండలంలోని శాలపల్లి ఇందిరానగర్ గ్రామంలో చేనేత విగ్రహా ప్రతిష్టాపనకు శుక్రవారం సర్పంచ్ కొడిగూటి శారద ప్రవీన్, ఎంపీపీ ఇరుమల్ల రాణి సురేందర్‌రెడ్డిలు భూమి పూజ చేశారు. రూ. లక్ష 116లతో సొంత నిధులతో ఈ విగ్రహా ప్రతిష్టాపన చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు జడల మహేష్‌తో పాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలపై గాయత్రి విద్యార్థులకు అవగాహన

పెద్దపల్లి, ఫిబ్రవరి 10 (మనం ప్రతినిధి): గాయత్రి డిగ్రీ,పీజీ కళాశాలలోపి విద్యార్థులకు అగ్నిమాపక సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం అగ్ని ప్రమాదాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. పెద్దపల్లి ఫైర్ డిపార్ట్మెంట్ ఆఫీసర్ దేవానంది శ్రీనివాసులు, శ్రీరాజుద్దీన్, పి.చంద్రయ్య, బీ.శ్రావణ్‌కుమార్, పి.నరేందర్‌లు పాల్గొని అగ్నిమాపక విన్యాసాలను ప్రదర్శించి వాటిపై అవగాహన కల్పించారు. గ్యాస్ బండపై జరిగే ప్రమాదాలు, ఎలక్ట్రికల్ ఫైర్ ప్రమాదాలను వాటర్ ఫ్లడ్స్ వలన జరిగే ప్రమాదాలపై ప్రాక్టికల్ చేసి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్‌లు





మాట్లాడుతూ మన ఇంట్లో అగ్ని ప్రమాదాలు సంభవించకుండా ఉండడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో చక్కగా విద్యార్థులకు వివరించారు. ప్రతి వ్యక్తి తను ముందు జాగ్రత్తగా ఉండి తన వాళ్లను తన కుటుంబాన్ని ఎలా రక్షించుకోవాలని, ఏదైనా అతిపెద్ద అవసరానికి ఫైర్ డిఫార్ట్మెంట్ 101 ఉపయోగించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో కళాశాల ఆధినేత అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అగ్ని ప్రమాదాలపై బేసిక్ అవగాహన పెంచుకొని పది మందికి సలహాదారులుగా ఉండాలని కోరారు. ఇంత చక్కటి అవగాహన కల్పించినందుకు ఫైర్ ఆఫీసర్లను అయన అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్,ఉపాధ్యాయులు,విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మానసిక వికలాంగుల పాఠశాలలో జయంతి వేడుకలు



పెద్దపల్లి, ఫిబ్రవరి 10(మనం ప్రతినిధి): పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్ఫూర్తి మానసిక వికలాంగుల పాఠశాలలోని విద్యార్థులతో ఈశ్వరోజు వాయునందనచారీ జయంతి వేడుకలను జీవన్ మెడికల్ యజమాని, ప్రైవేట్ వైద్యుడు డా. నీలయ్య ఆధ్వర్యంలో శుక్రవారం జయంతి ఉత్సవాలను ఘనంగా జరిపుకున్నారు. అనంతరం మానసిక వికలాంగుల విద్యార్థులకు అన్నదానం చేయడంతో పాటు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈశ్వరోజు నీలయ్య కుటుంబ సభ్యులు స్ఫూర్తి మానసిక విలాంగుల నిర్వహుకులకు అందజేశారు. ఈకార్యక్రమంలో ఈశ్వరోజు జీవన్,కోల శ్రీనివాస్, మధుసూధన్, వూట్ల అమరేందర్, నూతి తిరుపతి, రమేష్, నరేష్‌లతో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయం

పెద్దపల్లి, ఫిబ్రవరి 10 (మనం ప్రతినిధి): సబ్‌స్టేషన్ మరమ్మత్తుల కారణంగా చందపల్లి, నిట్టూర్,నిమ్మనపల్లి, పెద్దపల్లిలోని చింతలవాడ, తెనుగువాడ, మజీద్ ఏరియా, అమర్ నగర్, మిషన్ కౌంపౌండ్ ఏరియా, టీచర్స్ కాలనీ, శాంతినగర్, హనుమాన్‌నగర్, బస్టాండ్ ఏరియా, తిలక్‌నగర్, సాగర్‌రోడ్డు, జెండా చౌరస్తా ఏరియాలలో శనివారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నాం 3గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని సహాయక డివిజనల్ ఇంజనీర్ ఎం.సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగ దారులు సహకరించాలని ఆప్రకటనలో కోరారు.

# కోరుట్ల కోటపై పాగా వేసేదెవరు..?

మొదటి పేజీ తరువాయి..

కోరుట్ల నియోజకవర్గం నుండి 4 సార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది వరుస విజయాలతో గ్రామాల్లో పట్టణాల్లో పలు రకాల కార్యక్రమాలు చేపట్టి నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడంలో కల్వకుంట్ల విద్యాసాగర్ రావు విజయం సాధించారు. వృద్ధాప్య, వితంతు పెన్షన్లలో రాష్ట్రంలోనే కోరుట్ల నియోజకవర్గం ముందుండేలా కృషి చేశారు. ప్రజల ఆదరణతో, నాయకుల సహకారంతో, అధికారులతో కలిసి చేస్తున్న కార్యక్రమాలు, బిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలతో ప్రజలకు అందుబాటులో ఉంటూ తమదైన ముద్ర వేసుకొని ప్రజల నుండి ఆదరణ పొందుతున్నారు. తాము చేసిన అభివృద్ధి పనులు, అమలు చేస్తోన్న సంక్షేమ పథకాల ద్వారా వచ్చే ఎన్నికల్లో కూడా తామే విజయం సాధిస్తామన్న ధీమాతో కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఉన్నారు.

### : పునర్ వైభవం కోసం బిజెపి యత్నాలు:

గతంలో మూడు సార్లు కోరుట్ల నియోజకవర్గాన్ని కైవసం చేసుకుని సత్తా చాటిన బిజెపి రాబోయే ఎన్నికల్లో ఘన విజయం సాధించేందుకు యత్నాలు ప్రారంభించింది. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్‌తో పాటు నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ ఈ ప్రాంతంపై ప్రత్యేక దృష్టి సారించి పలు కార్యక్రమాల్లో స్వయంగా పాల్గొంటున్నారు. నియోజకవర్గంలో పార్టీ క్యాడర్‌ను మరింత బలోపేతం చేస్తూ, రాబోయే ఎన్నికల్లో విజయం సాధించేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ పార్టీ క్యాడర్‌ను ప్రజల్లోకి వెళ్లేలా కార్యాచరణ రూపొందించి, పక్కాగా అమలుపరిచే పనిలో నిమగ్నమయ్యారు. ఎన్నికల సందర్భంగా కెసిఆర్ ఇచ్చిన హామీలు, పార్టీ ప్రజాప్రతినిధులు చేపడుతోన్న అవినీతి కార్యకలాపాలు, కుటుంబ పాలన ప్రధానాస్త్రాలుగా ఇప్పటికే నియోజకవర్గానికి చెందిన పలువురు బిజెపి నాయకులు ఇంటింటా ప్రచారం సాగిస్తున్నారు. బిజెపి కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జిగా ఉన్న డాక్టర్ జెఎన్. వెంకట్ అనేక మందికి ఉచితంగా వైద్య సేవలందిస్తూ ప్రజల్లో పేరు సంపాదించారు. గతంలో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి పాలయినప్పటికీ, నియోజకవర్గంలో అందరితో కలిసిపోయి వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే బిజెపి టికెట్ తప్పకుండా తమకే లభిస్తుందన్న సంకల్పంతో ఉన్నారు. వెంకట్ సతీమణి మాజీ జెడ్పిటిసి సభ్యులు సునీత గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలతో మమేకమవుతూ ఆమె కూతురి పేరిట ట్రస్ట్ ఏర్పాటు చేసి అనేకమంది నిరుపేద పిల్లలకు సేవ చేస్తున్నారు. బిసి కోటాలో వచ్చే ఎన్నికల్లో టికెట్ వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయన్న ధీమాతో నిత్యం భార్యాభర్తలు వేరువేరుగా కోరుట్ల నియోజకవర్గంలో పర్యటిస్తూ ప్రజలతో మమేకమవుతున్నారు. బిజెపికి చెందిన మరో నాయకుడు సురభి నవీన్‌కుమార్ కూడా ఇక్కడ నుంచి టికెట్ ఆశిస్తున్నారు. ఆయన తండ్రి భూమారావుకు పార్టీలో ఉన్న మంచి గుర్తింపుతో తనకు టికెట్ దక్కడం ఖాయమన్న విశ్వాసంతో ప్రజల్లోకి వెళ్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తూ, పార్టీ నాయకులు, కార్యకర్తలతో టచ్‌లో ఉంటున్నారు.

### జువ్వాడి చేసిన అభివృద్ధితో కాంగ్రెస్ నాయకులు

గతంలో కాంగ్రెస్ కు కంచుకోటగా ఉన్న కోరుట్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ నుంచి టికెట్ ఆశిస్తూ స్థానిక ముఖ్య నాయకులు ఎవరికి వారే యత్నాలు సాగిస్తున్నారు. మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు హయాంలో చేసిన అభివృద్ధి, అమలైన సంక్షేమ కార్యక్రమాల వివరాలతో ప్రజల్లోకి వెళ్తూ వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఎన్నికల సందర్భంగా కెసిఆర్ ఇచ్చిన హామీలు, అవి అమలుకు నోచుకోని విధానంతో పాటు ప్రస్తుత పాలనలో చోటుచేసుకుంటోన్న అవినీతి ఆరోపణలే ప్రధానాస్త్రాలుగా ఎన్నికల బరిలో దిగేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సమాయత్తమవుతున్నారు.

# కంటి వెలుగు శిబిరాలతో

# కంటి సమస్యలు దూరం

## జెడ్పీటీసీ గీకురు రవీందర్

చిగురుమామిడి, ఫిబ్రవరి 10,(మనం న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు శిబిరాలతో కంటి సమస్యలు దూరమవుతున్నాయని చిగురుమామిడి మండల జెడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ అన్నారు. శుక్రవారం మండలంలో జరుగుతున్న కంటి వెలుగు శిబిరాలను సందర్శించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ఆయనకు పరీక్షలు





నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ స్థాయిలో కంటి వెలుగు శిబిరాలను ఏర్పాటు చేస్తుందన్నారు. కంటి వెలుగు శిబిరాల ద్వారా గ్రామాల్లో కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి అప్పటికప్పుడే పరీక్షలు నిర్వహించి అద్దాలను అందజేస్తున్నాట్లు తెలిపారు. శస్త్ర చికిత్సలకు అవసరమైన వారిని గుర్తించి చికిత్సలు సైతం అందిస్తున్నారన్నారు.అనంతరం కంటి వెలుగు శిబిరానికి ప్రజలకు కంటి అద్దాలను పంపిణీ చేశారు.

---

## కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి

# బలోపేతం చేయాలి



చిగురుమామిడి, ఫిబ్రవరి 10,(మనం న్యూస్) : కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయిని బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు శ్రమించాలని మండల ఇంచార్జీ ఎస్ఎల్‌గౌడ్, కాంగ్రెస్‌పార్టీ మండలాధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డిలు అన్నారు. ఈ సందర్భంగా వారు మ్టాలాడుతూ నవాబుపేట గ్రామ శాఖాధ్యక్షుడిగా ఇనుగాల శ్రీనివాస్‌రెడ్డి, సీతారాంపూర్ గ్రామ శాఖాధ్యక్షుడిగా తేలు వెంకన్న యాదవ్, సుందరగిరి అధ్యక్షుడిగా ఎనగందుల లక్ష్మణ్, ముదిమాణిక్యం గ్రామ అద్యక్షుడిగా ఎండి కుతుబుద్దీన్, రామంచ గ్రామ శాఖాధ్యక్షుడిగా వంటకాల సంపత్‌రెడ్డి, ఓగులాపూర్ అధ్యక్షుడిగా ఎంద్ర అనిల్, చిన్న ముల్కనూర్ అధ్యక్షుడిగా పూదరి వేణుగోపాల్‌గౌడ్, పిచుపల్లి అధ్యక్షుడిగా పీచుమల్లారెడ్డి, బొమ్మనపల్లి అధ్యక్షుడిగా మాచమల్ల రమణయ్య, రేకొండ గ్రామ శాఖాధ్యక్షుడిగా గాదెపాక సునీల్, ఉల్లంపల్లి అధ్యక్షుడిగా కానవేణి శివకుమార్ పటేల్, గునుకులపల్లె అధ్యక్షుడిగా కునాసుల బాలయ్య, ఇందుర్తి గ్రామ శాఖాద్యక్షుడిగా చింతపుల నరేందర్ పటేల్, చిగురుమామిడి అద్యక్షుడిగా వంగ కనకయ్య, లంబాడిపల్లె అద్యక్షుడిగా కాటం రత్నాకర్‌రెడ్డి, గాగిరెడ్డిపల్లె గ్రామ శాఖాధ్యక్షుడిగా నరాల రాజయ్యలను ఎన్నుకున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.

## విద్యారంగాభివృద్ధికి

# బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి



చిగురుమామిడి, ఫిబ్రవరి 10,(మనం న్యూస్) : విద్యారంగాభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ గీకురు రవీందర్‌లు అన్నారు. శుక్రవారం సుందరగిరి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా రూ. 14 లక్షల నిధులతో డైనింగ్ హాల్, కంపౌడ్ వాల్, రూ. 19 లక్షలతో కిచెన్ షెడ్, రూ. 3 లక్షలతో మరుగుదొడ్ల నిర్మాణాలతో పాటుగా మొత్తంగా రూ. 40 లక్షల నిధులతో పాఠశాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ఊరు-మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నర్సయ్య, ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, ఎంపీటీసీ మెడబోయిన తిరుపతి, ఏఈ రవిప్రసాద్ కృష్ణమూర్తి, జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్ఎం రవీందర్‌రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ జీల సంపత్, వార్డు సభ్యులు కంది శంకర్ తదితరులు ఉన్నారు.

## బిజెపి స్ట్రీట్ కార్నర్ కరపత్రాల పంపిణీ



కరీంనగర్, ఫిబ్రవరి 10 (మనం న్యూస్): బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించనున్న స్ట్రీట్ కార్నర్ కరపత్రాలను నగరంలోని 37,38వ డివిజన్‌లో ఆయా బూత్‌ల బిజెపి అధ్యక్షులు నాంపల్లి శంకర్, ప్రతారెడ్డిలు శుక్రవారం ఇంటింటికి తిరుగుతూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కార్యక్రమ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ జాడి బాలరెడ్డి మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీన 18వ డివిజన్ ఐ హాస్పిటల్ చౌరస్తాలో నిర్వహించనున్న స్ట్రీట్ కార్నర్ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమం సందర్భంగా దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం చేపడుతోన్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ, రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వ నియంతృత్వ ధోరణిని ముఖ్య అతిథులుగా హాజరైన నాయకులు వివరించనున్నారన్నారు. తెలంగాణ ఉద్యమం సందర్భంగా కెసిఆర్ మాట్లాడిన తీరు, రాష్ట్రం సిద్ధించిన తర్వాత ఆయన అనుసరిస్తోన్న వైఖరితో పాటు వివిధ వర్గాలకు ఇచ్చిన హామీలను, బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను సంక్షిప్తంగా వివరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ నాయకులు భూపతిరెడ్డి, 18వ డివిజన్ శక్తి కేంద్రం కన్వీనర్ గంట నరసింహారెడ్డి, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పుస్తె మట్టెలు పంపిణీ చేసిన గడ్డం నాగరాజు



ఇల్లంతకుంట, ఫిబ్రవరి 10 (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట ముస్కానిపేట గ్రామానికి చెందిన జగ్గి రాజేశ్వరి, రాజయ్య కూతురు వివాహం సందర్భంగా శుక్రవారం భారతీయ జనతా పార్టీ మానకొండూరు నియోజకవర్గ ఇంఛార్జి గడ్డం నాగరాజు పుస్తె, మట్టెలు అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఇట్టి రెడ్డి లక్ష్మారెడ్డి, కాట న్నపల్లి మల్లారెడ్డి, నాగ సముద్రాల సంతోష్, బద్దం రమణారెడ్డి, ఎలుక వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## డైరీ ఆవిష్కరణ



చిగురుమామిడి, ఫిబ్రవరి 10,(మనం న్యూస్) : తెలంగాణ టీచర్స యూనియన్ జిల్లాశాఖ తరపున టీటీయూ డైరీని జిల్లా ప్రధాన కార్యదర్శి గంప చంద్ర శేఖర్, జిల్లా కార్యదర్శి కక్కెర్ల వెంకటమల్లులు మండల కేంద్రంలోని శుక్రవారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో చిగురుమామిడి మండలాధ్యక్షులు వర్మని రవీందర్, మండల అసోసియేట్ అధ్యక్షులు వర్మని రవీందర్, మండల అసోసియేట్ అధ్యక్షులు కాంతాల ప్రభాకర్‌రెడ్డితో పాటు ఉపాధ్యాయులు బొడ్డు తిరుపతి, ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ గీకురు రవీందర్, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ సుందరగిరి శ్రీముర్తి రమేష్,ఎంపీటీసీ సుందరగిరి మెడబోయిన తిరుపతి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం ఎడబోయిన రవీందర్‌రెడ్డి, ఎంపీడీవో మామిడాల నర్సయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

## కంటి వెలుగు ప్రారంభం




ఇల్లందకుంట, ఫిబ్రవరి 10 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా ఇల్లంద కుంట మండలం బూజునూరు గ్రామపంచాయతీలో కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ సరిగొమ్ముల అరుణ, డాక్టర్ తులసీదాస్‌లు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని 10 నుంచి 17వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామంలోని ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగలక్ష్మి, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెడ్ నర్స్ శ్యామల, పంచాయతీ సెక్రెటరీ రాజు, నేత్ర వైద్యులు రాజు, డీఈవో రవికిరణ్, హెల్త్ అసిస్టెంట్ అజీజ్, నర్సులు రోజా, రాజశ్రీ, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, రజిత, సుమలత, భాగ్యలక్ష్మి, వనమాల, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైపులు పగిలి..

# రోడ్డు వెంట ప్రవహిస్తోన్న నీరు

### పట్టించుకోని అధికారులు

కొత్తపల్లి, ఫిబ్రవరి 10 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలంలోని కమాన్ పూర్ గ్రామ ఇందిరమ్మ కాలనీలో మిషన్ భగీరథ పైపులైన్ పగిలి రోడ్డు వెంట నీరు ప్రవహిస్తోంది. ఈ నీరు జనావాసాల్లో నిలిచిపోయి తీవ్ర దుర్గంధం వెదజల్లుతూ, దోమలు, పందులకు ఆవాసంగా మారిపోయాయి. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. దోమలు, పందుల కారణంగా వైరల్ ఫీవర్స్ బారిన పడి ఆస్పత్రుల పాలవుతున్నారు. దీనికి తోడు కాలనీలో డ్రైనేజీలు, సిసి రోడ్లు లేకపోవడం కాలనీవాసులకు శాపంగా మారింది. మిషన్ భగీరథ నీళ్లతో పాటు మురుగునీరు ప్రవహిస్తుండడం వల్ల తీవ్ర దుర్గంధం వెదజల్లి కాలనీవాసులకు తిప్పలు తప్పడం లేదు. దోమలు విపరీతంగా పెరిగిపోయి జ్వరాల బారిన పడుతున్నామని తమ కష్టాలను గట్టెక్కించాలని స్థానిక ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కనికరం చూపడం లేదంటూ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టుబట్టి గెలిపించుకుంటే సమస్యలు వినేందుకు కూడా ప్రజా ప్రతినిధులు ఇటువైపు కన్నెత్తి వైపు కూడా చూడటం లేదని వాపోతున్నారు. రోడ్డుపై నిత్యం మురుగునీరు ప్రవహిస్తుండడంతో అదుపుతప్పి జారిపడిపోయిన సంఘటనలు అనేకం జరిగినట్లు కాలనీవాసులు తెలిపారు. స్వచ్ఛ పురస్కారాలు సాధించి పెడుతున్న అధికారులు కాలనీలలో సమస్యల పైన కూడా దృష్టి సారించాలని



స్థానికులు కోరుతున్నారు. పైపులైన్లు పగిలిపోయి నీరు ఏరులై పారుతున్నా మిషన్ భగీరథ అధికారులు మాత్రం కనీసం ఇటువైపు చూడకపోవడం పట్ల కాలనీవాసులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

## సింగిల్ విండో డైరెక్టర్ కుటుంబాన్ని పరామర్శించిన పెద్దిరెడ్డి



సైదాపూర్, ఫిబ్రవరి 10 (మనం న్యూస్)ః సైదాపూర్ మండలం లస్మన్నపల్లి గ్రామానికి చెందిన వెన్నంపల్లి సింగిల్ విండో డైరెక్టర్ మ్యాకల తిరుపతిరెడ్డి ఇటీవల మృతి చెందగా మాజీమంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి శుక్రవారం ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుమారులైన ఉపసర్పంచ్ మ్యాకల మల్లారెడ్డి, జగన్నాథరెడ్డిలతో పాటు కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సారాబుడ్ల ప్రభాకర్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు బిల్ల వెంకట్ రెడ్డి, సర్పంచ్ కాయిత రాములు, బిఆర్ఎస్ నాయకులు మ్యాకల రవీందర్ రెడ్డి, మ్యాకల మహేందర్ రెడ్డి, సారాబుడ్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కలిసికట్టుగా ఎంబ్రాయిడింగ్ బొటిక్ ఏర్పాటు చేసుకోవాలి



ఇల్లందకుంట, ఫిబ్రవరి 10 (మనం న్యూస్)ః మండల కేంద్రంలోని మహిళలు కుట్టు శిక్షణ అనంతరం కలిసికట్టుగా ఎంబ్రాయిడరింగ్ బొటిక్‌లను ఏర్పాటు చేయాలని నాబార్డ్ ఎజిఎం అనంత్ పాట్నాలా అన్నారు. శుక్రవారం మండలంలో నాబార్డ్ సౌజన్యంతో స్పందన సేవా సొసైటీ ఉచితంగా అందజేస్తున్న అడ్వాన్స్‌డ్ ఫ్యాషన్ డిజైనింగ్ కోర్స్‌ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణలో మెలకువలు నెర్చుకోవాలన్నారు. యూనిటీ గా ఉంటే లాభాలు ఎక్కువగా పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు గౌతమి, వాణి, సాధన తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల పాదయాత్ర గోడ పోస్టర్ ఆవిష్కరణ




హుజూరాబాద్‌రూరల్,ఫిబ్రవరి 10,(మనం న్యూస్): మండలంలోని చెల్పూర్ గ్రామ పంచాయ తీ కార్యాలయ ఆవరణలో గ్రామపంచాయతీ కార్మికుల పాదయాత్ర గోడ పోస్టర్‌ను శుక్రవారం సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల శంకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీ నుంచి పాలకుర్తి నుంచి 17 రోజుల పాటు నాలుగు జిల్లాల్లో 300 కిలోమీటర్ల పాదయాత్ర కొనసాగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని రకాల కార్మికులకు పెంచినట్లుగా పీఆర్సీ ప్రకారం వేతనాలను పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు రూ. 5 లక్షల ప్రమాద బీమా చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మ్యాకం మహిపాల్, మండల గౌరవ అధ్యక్షులు శనిగరపు కొమురయ్య, మండల గౌరవ అధ్యక్షులు శనిగరపు కొమురయ్య, మండల కార్యదర్శి ఆడెపు అరవింద్, కార్మికులు మనక్క, సరోజన, సంపత్, మొగిళి, రాజపోచక్క తదితరులు ఉన్నారు.

## కరీంనగర్ శివారులో తాగునీటికి కూడా నోచుకోలేని దుస్థితి

- సరైన డ్రైనేజీలు, రోడ్లు లేవు
- హాత్ సే హాత్ జోడోలో ప్రజలు మొరపెట్టుకుంటున్నారు
: నగర కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి



కొత్తపల్లి, ఫిబ్రవరి 10 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా కేంద్ర శివారు ప్రాంతాల్లోనూ ప్రజలు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సరైన రోడ్లు, మురుగు కాలువలు లేక నానా అవస్థలపాలవుతున్నారని కరీంనగర్ సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం, స్థానిక నగర పాలక సంస్థ పాలకవర్గం మాత్రం అంతా వెలిగిపోతోందని ప్రకటనలిస్తూ, జబ్బలు చరుచుకుంటున్నారని విమర్శించారు. హాత్ సే హాత్ జోడో కార్యక్రమం శుక్రవారం రేకుర్తి 18వ డివిజన్‌లో కొనసాగింది. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. కాంగ్రెస్ నాయకులతో మాట్లాడిన ప్రజలు సమస్యల ఏకరువు పెట్టారు. కనీస సౌకర్యాలకు కూడా తాము నోచుకోలేకపోతున్నామని, తాగునీటికి కూడా తీవ్ర ఇబ్బందులెదురవుతున్నాయని వాపోయారు. సరైన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో దుర్గంధం, మురుగునీటి మధ్య పందులు, దోమలతో సహవాసం చేయాల్సిన దుస్థితి దాపురించిందని మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నగర పాలక సంస్థలో రేకుర్తి గ్రామం విలీనమైనప్పటికీ ఎలాంటి అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. ఇప్పటికీ ఇక్కడి ప్రజలు తాగునీటి కోసం పెంటకమ్మ చెరువుపై ఆధారపడాల్సిన దుస్థితి దాపురించిందన్నారు. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకుండా ప్రజలు తీవ్ర ఇబ్బందులనెదుర్కొంటున్నప్పటికీ నగర పాలక సంస్థ పాలకవర్గం, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాలబద్రి శంకర్, ఎండి చాంద్, మడ్లపల్లి శ్రీనివాస్, ఎండి. బషీరొద్దిన్, గుండాటీ శ్రీనివాస్ రెడ్డి, కుర్ర పోచయ్య, జీడి రమేష్, సలిమొద్ధిన్, షబానా మహమ్మద్, ఊరడి లత, ముల్కల కవిత, కీర్తి కుమార్, షేక్ శేహెన్ష, నదీం, అజ్మత్, హనీఫ్, మెతుకు కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేశచరిత్రలో మహనీయులంతా బహుజనులే

**-ఆరువందల ఏండ్ల క్రితమే సమానత్వం మొదలైంది**

**- భారత రాజ్యాంగాన్ని తెలియకుండా చెసిండ్లు**

**-పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్**



మంథని,ఫిబ్రవరి 10 మనం న్యూస్ : దేశచరిత్రలో మహనీయులంతా బహుజన వర్గాలకు చెందిన వారేనని బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జీ,పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ అన్నారు. మంథని పట్టణంలోని రాజగృహలో మహనీయుడు సంత్ రవిదాస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవిదాస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు ఆర్పించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాలకు చెందిన వారే మనకోసం ఆనాడు నుంచే పోరాటం చేశారని,400 ఏండ్ల క్రితం సర్ధార్ సర్వాయి పాపన్న,వంద ఏండ్ల క్రితం మహాత్మపూలేలాంటి ఎంతో మహనీయులు గొప్పగా ఆలోచన చేసి అందరూ కలిసి ఉండాలని,అందరూ గౌరవించబడాలని ఆరాటంతో పోరాటం చెప్పారు. ఇందులో సంత్ రవిదాస్ ఆరువందల ఏండ్ల క్రితమే బహుజన బిడ్డగా మన వర్గాలు ఐక్యతతో కులాలకు అతీతంగా జీవించాలని సందేశం ఇచ్చారని చరిత్ర చెబుతోందన్నారు. ఆనాడు రవిదాస్ నుంచే సమానత్వం మొదలైంది అప్పటి నుంచి ఎంతో మంది మహనీయులు తమ జీవితాలు,ప్రాణాలు త్యాగం చేశారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రచించిన రాజ్యాంగంలో పొందుపర్చిన విషయాలను తెలియకుండా ఆనాటి పాలకులు చేశారని,మహనీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను ఒక్క కులానికే పరిమితం చేసి చరిత్రను వక్రీకరించారన్నారు. ఎంతో మంది విజ్ఞానవంతులు ఉన్న సమాజంలో చరిత్రను,రాజ్యాంగాన్ని మనకు తెలియకుండా చేశారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. మహనీయులు చరిత్రను తెలుసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. చరిత్రను తెలుసుకుని తిరగరాయాల్సిన అసవరం నేటి తరంపై ఉందని,లేకపోతే మనల్ని కాపాడెవారు ఉండరనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఈనాడు తామకంటే గొప్పవాళ్లు ఎవరూ లేరంటూ సోషల్‌మీడియాలో చెప్పుకుంటున్న తరుణంలో ఇంకా అవమానాలకు గురవుతున్న సమాజాన్ని రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే ఎంతో మంది మహనీయుల పుణ్యస్థలాలు,జన్మస్థలాలు సందర్శించిన తాను కాశీలోని రవిదాస్ ఆలయాన్ని సంద ర్శించి ఈ ప్రాంతంలోని బహుజనులకు ఆయన గొప్పతానాన్ని తెలియజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్,మంథని ఎంపీపీ కొండ శంకర్,బిఆర్ఎస్ మండల నాయకులు,కార్యకర్తలు,పాల్గొన్నారు.

## అనుచిత వ్యాఖ్యలు చేసిన వారి పై కేసు నమోదు చేయాలి



తిమ్మాపూర్, ఫిబ్రవరి 10 (మనం న్యూస్): భారతరత్న డా.బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వెస్ట్ మారేడుపల్లికి చెందిన ప్రసాద్ అనే వ్యక్తి పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరుతూ, శుక్రవారం ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం, తిమ్మాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఎల్ఎండి పోలీస్ స్టేషన్‌లోఎస్ఐ ప్రమోద్ రెడ్డి కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు పారునంది జలపతి మాట్లాడుతూ ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, కించపరిచే విధంగా మాట్లాడడం సరికాదన్నారు. అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు తక్షణమే అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ నమోదు చేసి అరెస్టు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు నగునూరి బాబు, జిల్లా ఉపాధ్యక్షులు వంతడుపుల సంపత్, జిల్లా సహాయ కార్యదర్శి కోయ్యడ మురళి, మండల ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, ఉపాధ్య క్షులు తాళ్లపల్లి నందకిషోర్, సీనియర్ నాయకులు తాటిపల్లి బాబు, డప్పు తిరుపతి ,కిన్నెర అంజి, ఎలుక పెళ్లి లక్ష్మణ్, గోదారి కనకయ్య, తాటిపల్లి సంపత్, ఇనుకొండ నరేష్, పాల్గొన్నారు.

## నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి

**- అధికారుల అలసత్వం**

**- మృతికి కారణం కాంట్రాక్టర్**



ధర్మపురి, ఫిబ్రవరి 10 మనం న్యూస్ : మండలంలోని నాగారం గ్రామానికి చెందిన యువకుడు మృతి చెందిన ఘటన దర్మపురి మండల కేంద్రంలో జరిగింది. వివరాల్లోకి వెళితే ఒకరి నిర్లక్ష్యానికి మరొకరి నిండు ప్రాణం బలైపోయింది. ధర్మపురి నుండి నాగారం వెళ్లే రహదారిలో రోడ్డు నిర్మాణం కోసం తీసిన గుంత నాగారం గ్రామానికి చెందిన పసుల అనిల్ అనే యువకుడు గతమూడు రోజుల క్రితం ప్రమాదశాత్తు బైక్ అదుపుతప్పి గుంతలో పడిపోయాడు. హుటహుటిన ఆస్పత్రికి తీసుకెళ్లిన బంధువులు చికిత్స పొందుతూ మృతి చెందాడు. అప్పటికే నిర్మాణంలో ఉన్న రోడ్డు ఎటువంటి ప్రమాద సూచికలు లేకపోవడంపై నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లనే అనిల్ మృతి చెందాడని శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్,గ్రామస్థులు బంధువుల ఆధ్వర్యంలో ధర్మపురి జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ




కరీంనగర్, ఫిబ్రవరి 10 (మనం న్యూస్): మానవ హక్కుల పరిరక్షణ ఉద్యమ సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను కరీంనగర్ సిపి ఎల్ సుబ్బారాయుడు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు నార్త్ జోన్ ఇంచార్జ్ ఆకుల చందు, జిల్లా అధ్యక్షులు పుల్కం నర్సయ్య, కార్యదర్శి మొగిలి సతీష్, ఉపాధ్యక్షులు మిలుకూరి తిరుపతిరెడ్డి, సురభి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

గంభీరావుపేట, ఫిబ్రవరి 10 (మనం న్యూస్): నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేష్ తెలిపారు. శుక్రవారం ఎల్లారెడ్డిపేట మండలం ఆవునూరు వాగు నుండి కామారెడ్డి వైపు ఇసుకను తరలిస్తుండగా సమాచారం మేరకు గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామ సరిహద్దులో ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు వివరించారు. పట్టుబడ్డ ట్రాక్టర్లను స్విచ్ చేసి మీకు సంబంధించిన ప్రవీణ్, శ్రీకాంత్ లపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. అక్రమంగా ఇసుకను తరలిస్తే కేసులు తప్పవని హెచ్చరించారు.

## అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం



ధర్మపురి,ఫిబ్రవరి 10 మనం న్యూస్ : పట్టణ మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం రోజున అభివృద్ధి కార్యక్రమాలపై కౌన్సిలర్ సమావేశాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్యమ్మ,అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి బ్రహ్మోత్సవాల గురించి పట్టణంలో వారు అభివృద్ధి పనుల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఇందారపు రామన్న,కౌన్సిల్ సభ్యులు,మున్సిపల్ కమిషనర్ సిహెచ్ రమేష్ మేనేజర్,గంగాధర్ టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్,శ్యామ్ సుందర్, సానిటరీ ఇన్స్పెక్టర్ గంగాధర్,మున్సిపల్ పాల్గొన్నారు.